తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
11ఆగస్ట్ 2026



Follow :



# ఐటీసీ కాలుష్యంపై అర్ధరాత్రి ఆగ్రహం

ప్రధాన గేటు ఎదుట ద్విచక్రవాహనం అడ్డుపెట్టి యువకుడి నిరసన

రసాయన వ్యర్థాలు, కాలుష్యంపై యాజమాన్యం స్పందించాలని డిమాండ్

మెయిన్‌లో..

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు బిషప్ సీహెచ్ సాల్మాన్‌రాజ్, పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ రెవరెండ్ శాంసన్ మామిడి, పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ ఎం.ప్రభుదాస్ డిమాండ్

మెయిన్‌లో..

# రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలి

## వరుణ యాగం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతోనే పూజలు

**నల్గొండ, ఆగస్టు 10,(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన 'వరుణ యాగం'లో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సహచర మంత్రులు ఉత్తమ్





కుమార్ రెడ్డి,కొండా సురేఖ,పలువురితో కలిసి మంత్రి ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొని వర్షభగవానుడి అనుగ్రహం రాష్ట్రంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. వానలు సమృద్ధిగా కురిసి, జలాశయాలు నిండి, ప్రతీ ఎకరానికి సాగునీరు అందాలనే ఉన్నత సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ యాగం నిర్వహించాం. వర్షాలు బాగా కురిసి, పంట దిగుబడులు పెరిగి, రైతన్నల ముఖాల్లో ఆనందం చూడటమే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ప్రజలందరిపై ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని భగవంతుడిని ప్రార్థించాను. అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# ఖమ్మంలో జైల్‌భరో విజయవంతం

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 10 (జనంసాక్షి )** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ, ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమం విజయవంతమైంది. జైల్‌భరో సందర్భంగా పరిషత్ సెంటర్ నుంచి టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఇల్లందు క్రాస్‌రోడ్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు పలువురు నాయకులను అరెస్టు చేయగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు స్వచ్ఛందంగా అరెస్టులకు సిద్ధమై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీపీఎం రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావులి,సీపీఐ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావులి, లిసీపీఐ ప్రజాపంథా నాయకులులి, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్యలి, బీ.ఆర్.ఎస్ నాయకులు, మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా అమలు చేస్తూ కార్మికులులి, రైతులు, సామాన్య ప్రజల హక్కులను హరిస్తోందని విమర్శించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చారని వారు తెలిపారు. రోజువారీ పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచుకునే అవకాశం యాజమాన్యాలకు కల్పించడం, సమ్మె హక్కుపై ఆంక్షలు విధించడం, కార్మిక సంఘాల గుర్తింపు-రిజిస్ట్రేషన్‌ను కష్టతరం



చేయడం, ఉద్యోగ భద్రతను దెబ్బతీయడం వంటి చర్యలు కార్మిక వ్యతిరేకమైనవని అన్నారు. 300 మంది లోపు కార్మికులు పనిచేసే సంస్థల్లో నోటీసు లేకుండా కార్మికులను తొలగించే 'హైర్ అండ్ ఫైర్' విధానాన్ని అమలు చేయడం తీవ్ర అన్యాయమన్నారు. నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా ఉపసంహరించుకునే వరకు కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ తదితర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం వల్ల దేశీయ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. దిగుమతులను ప్రోత్సహించడం, తక్కువ లేదా సున్నా సుంకాలతో వ్యవసాయ ఉత్పత్తులు దేశంలోకి రావడం వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పేరును మార్చడంతో పాటు రాష్ట్రాల వాటాను భారీగా పెంచే చర్యలు చేపట్టడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్నారని విమర్శించారు. సమైక్య పోరాటాల ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# మిషన్ భగీరథ నీళ్లు రోడ్డు పాలు

రోడ్డుపై వృధాగా పోతున్న పట్టించుకోని నీటి పారుదల శాఖ అధికారుల ఆరోపణలు



**ఆళ్లపల్లి ఆగస్టు10( జనం సాక్షి) :** మండల కేంద్రంలోని రాయపాడు గ్రామపంచాయతీ ముత్తాపురం గ్రామం లో ఇంటింటికి నల్లా పైపులు వేసి నల్లాలు పెట్టడం అధికారులు మర్చిపోయారని ప్రజల ఆరోపిస్తున్నారు సంబంధం పెద్దూరు పాతూరు గ్రామంలో మిషన్ భగీరథ తాగునీరు అందటం లేదని ప్రజలు వాపోతున్నారు మండల కేంద్రంలోని ఏజెన్సీ గ్రామాలలో మిషన్ భగీరథ ఇంటింటికి పైప్ లైన్లకు వేసి నల్లాలు ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

జనంసాక్షి

# మణుగూరు ఏరియా ఆసుపత్రికి నవశకం

## సీనియర్ సర్జన్ డాక్టర్ రామకృష్ణ రాకతో పెరిగిన ప్రజల ఆశలు



**అశ్వాపురం ఆగస్టు 10 (జనంసాక్షి):** పినపాక నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకమైన మణుగూరు ఏరియా ఆసుపత్రికి సీనియర్ సర్జన్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ఎం.ఎస్. రెగ్యులర్ నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించడంతో ఆసుపత్రికి మంచి రోజులు వచ్చాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చాలాకాలంగా సీనియర్ సర్జన్ అందుబాటులో లేకపోవడంతో వివిధ శస్త్రచికిత్సల కోసం పేద, మధ్యతరగతి ప్రజలు దూర ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వచ్చేది. దీంతో అధిక ఖర్చులు, ప్రయాణ భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.మణుగూరు ఏరియా ఆసుపత్రి ఏర్పాటైన నాటి నుంచి పూర్తిస్థాయి సర్జికల్ సేవలు అందుబాటులో లేకపోవడంతో పలు శస్త్రచికిత్సలు వాయిదా పడుతూ వచ్చాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞుడైన సీనియర్ సర్జన్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ బాధ్యతలు చేపట్టడం ద్వారా ఆసుపత్రిలో నిలిచిపోయిన శస్త్రచికిత్సలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ప్రజల్లో నెలకొంది.ఆసుపత్రి సేవలపై ప్రత్యేక దృష్టిసీనియర్ సర్జన్‌గా అనుభవం కలిగిన డాక్టర్ రామకృష్ణ పర్యవేక్షణలో ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడంతో పాటు సిబ్బంది పనితీరు, శస్త్రచికిత్సలు, రోగుల సమస్యల పరిష్కారం, ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే అవసరమైన వైద్య సేవలు, శస్త్రచికిత్సలు అందుబాటులోకి వస్తే ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.డాక్టర్ రామకృష్ణ రాకను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని మణుగూరులో సేవలందించేందుకు ముందుకు వచ్చినందుకు ఆయనను అభినందించారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల, కరకగూడెం తదితర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రిని బలోపేతం చేయాలని సూచించారు.ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వ స్థాయిలో సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వైద్యులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిపై పెరగనున్న నమ్మకంనూతన సూపరింటెండెంట్‌గా డాక్టర్ ముదిగొండ రామకృష్ణ బాధ్యతలు చేపట్టడంతో మణుగూరు ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవల రూపురేఖలు మారే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యంగా సర్జికల్ సేవలు అందుబాటులోకి వస్తే అత్యవసర పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు పేద ప్రజలకు ఆర్థిక భారం కూడా తగ్గనుంది.ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఆసుపత్రిలో సకల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని, వైద్యులు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో మరింత విశ్వాసం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. డాక్టర్ రామకృష్ణ రాకతో మణుగూరు ఏరియా ఆసుపత్రి మరింత బలోపేతమై, పినపాక నియోజకవర్గ ప్రజలకు ప్రధాన వైద్య కేంద్రంగా ఎదగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.మణుగూరు ప్రాంతీయ ఏరియా ఆసుపత్రికి రెగ్యులర్ సూపర్డెంట్ గా సీనియర్ సర్జన్ డాక్టర్. ముదిగొండ రామకృష్ణ ఎం.ఎస్ ను రప్పించడంలో ప్రభుత్వాన్ని ఒప్పించి విశేష కృషి చేసిన పినపాక ఎమ్మెల్యే పాయంను నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### అశ్వాపురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా



**అశ్వాపురం ఆగస్టు 10 (జనంసాక్షి)**కార్మికుల హక్కులకు భంగం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు నెలకు రూ.42 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం అశ్వాపురం మండల కేంద్రంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం కార్మిక హక్కులను బలహీనపరిచే విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. విభజీరామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లభించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని, కార్మికులు--రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి




**చంద్రుగొండ, ఆగస్టు 10 (జనంసాక్షి):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఐలూరి రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జైలు భరో కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. పోలీసులు చేరుకోవడంతో ఆందోళన విరమించారు.ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ, పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, పంటల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిని వేణు, వెంకటేశ్వర్లు, వెంకటాచారి, ఆశాలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



**మోటకొండూరు, ఆగస్టు 10(జనం సాక్షి):**–కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కారి ్మక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఇచ్చిన 'జైల్ భరో' పిలుపులో భాగంగా, సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుమారు గంటసేపు భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్ అధ్యక్షత వహించగా,ఆయన తీవ్రంగా విమర్శించారు. పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నాడు బ్రిటిష్ వారిపై సాగిన 'క్విట్ ఇండియా' తరహాలో నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ రాస్తారోకో కార్యక్రమంలో నాయకులు,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా రోజులు తలపిస్తున్నాయి

**కనగల్లు , ఆగస్టు 10 (జనం సాక్షి)** బిజెపి పార్టీ వరుసగా అధికారంలోకి వచ్చినపండె శీడ్న్రారా సంవత్సర కాలంలో కార్మిక, రైతు ల ఆర్థిక విషయాలలో అనేక సంస్కరణలు తీసుకొస్తూ వారి పరిస్థితులను చిన్నాభిన్నం చేస్తుంది చూస్తుంటే క్విట్ ఇండియా ఉద్యమ రోజులు గుర్తుకొస్తున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపెల్లి సత్తయ్య పేర్కొన్నారు. దేశవ్యాప్త జైల్ బరో కార్యక్రమము పిలుపులో భాగంగా సోమవారంకామ్రేడ్ వేముల నాగయ్యస్మారక భవనము నుండి కనగల్ చౌరస్తా వరకు కార్మిక, రైతు సంఘం నాయకులు ర్యాలీగా పాల్గొని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నకేంద్రం ప్రభుత్వంపై వ్యతిరేక చట్టాలు నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి 8 గంటల నుంచి12 గంటల వరకు పని దినాలను పెంచి కార్మికుల శ్రమ దోపిడిని కార్పోరేట్ సంస్థలకు ధారబోస్తూ వారి నుంచి బిజెపి ప్రభుత్వం కోట్ల రూపాయల సొమ్మును దండుకుంటుందని గుర్తు చేశారు. వ్యవసాయంపై ఆధారపడ్డ రైతుల విషయాలలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయంపై అవగాహన లోపంతో రకరకాల చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసి రైతుల నడ్డి విడుస్తుందని తెలిపారు. రైతులు కన్నీరు పెడుతున్న రాజ్యంలో ఏ ప్రభుత్వాలు ఎల్లకాలం మునగడ సాధించలేవని తెలియజేశారు. కనగల్ చౌరస్తాలో కార్యక్రమం నిర్వహిస్తున్న కార్మిక, రైతు సంఘం నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు అనంతరం సొంత పూచికపై నాయకులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రభావతి, సిఐటియు మండల కన్వీనర్ నెలగందరాశి లింగయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు చీదేటి బ్రహ్మానందరెడ్డి, ఐద్వా మండల కన్వీనర్ ఎండి సుల్తానా, కార్మిక హమలి సంఘం నాయకులు బురకల నరసింహ, కారం బిక్షం, పిన్నపురెడ్డి శేఖర్ రెడ్డి, ఏ టెల్లి కృష్ణయ్య, ఆశ వర్కర్ల యూనియన్ సభ్యురాలు కట్ట స్వర్ణ, వివో ఏ సభ్యురాలు పెరిక కలమ్మ, బీరెల్లి లావణ్య, వంగూరి రజిత, మండల కళమ్మ, కారింగు రమణ, పగుడాల అనురాధ, తోర కొప్పుల శైలజ, ఎస్కే లతీఫ్ బి, నర్సింగ్




# 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు 5వేల పెన్షన్ ఇవ్వాలి

## గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య డిమాండ్



**నేరేడుచర్ల ఆగస్టు10 (జనంసాక్షి):** 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు 5వేల రూపాయల పెన్షన్ అందించాలని గీత పనివారల సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో గీత పనివారల సంఘ సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 33 నెలలు పూర్తయిందని కొత్త పెన్షన్లు త్వరలోనే మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద గీత పరివారలకు అర్హత కలిగిన అందరికీ సంఖ్యతో సంబంధం లేకుండా 50 ఏళ్లు నిండితే తక్షణమే పెన్షన్ అందించి వారికి అండగా ఉండాలని, ప్రస్తుత పరిస్థితిలో 50 ఏళ్లు పైబడిన వారు తాటి చెట్టు ఎక్కే పరిస్థితి లేదని అందువల్ల వారికి వేరే వృత్తి రానందువల్ల కుటుంబ జీవనం కొరకు కనీసం నెలకు 5వేల రూపాయల పెన్షన్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అలాగే వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారి కుటుంబాల్లోని వారికి ఉచిత విద్య ఉచిత వైద్యం అందించాలని. గీత కార్మికుడు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అతని భార్యకు 5వేల పెన్షన్ అందించాలని ప్రతి సొసైటీ కి మరియు టిఎఫ్టి కి తాటి ఈత వనాలు పెంచేందుకు ఐదు ఎకరాల ప్రభుత్వం భూమిని కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జిల్లాకు ఒకటి చొప్పున నీరా కేంద్రాలు ఏర్పాటు చేసి గీత కార్మికులకు జీవన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సభ్యత సేకరణ కార్యక్రమంలో గీత పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాలకూరి బాబు, జై గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, గీతపనివారల సంఘం నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్, ముత్యాల భాస్కర్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్, తదితరులు పాల్గొన్నారు.


# అమెరికా పయనమైన పీజీఆర్ కుటుంబం

### కూతురు, అల్లుడు, మనవడు, మనవరాలికి దగ్గరుండి వీడ్కోలు పలికిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్



**గుర్రంపోడు: ఆగస్టు 10 (జనంసాక్షి):**అమెరికా పర్యటన నిమిత్తం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పీజీఆర్ మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ దంపతుల కుమార్తె పద్మలత, అల్లుడు దుబ్బ శ్రీనివాస్ గుప్త, మనవడు దేవన్స్ గుప్త, మనవరాలు అక్షర సోమవారం తెల్లవారుజామున శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అమెరికాకు బయలుదేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్ తన కూతురు, అల్లుడు, మనవడు, మనవరాలిని దగ్గరుండి విమానాశ్రయానికి సాగనంపారు. అమెరికా పర్యటనకు బయలుదేరిన కుటుంబ సభ్యులను కుటుంబసభ్యులు, బంధువులు, సన్నిహితులు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పీజీఆర్ కుటుంబ సభ్యులతో కొంత సమయం ఆత్మీయంగా గడిపి, వారి ప్రయాణ విశేషాలను తెలుసుకుని, అమెరికా పర్యటన సుఖసంతోషాలతో విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు అమెరికాకు వెళ్తున్న విషయం తెలుసుకున్న పలువురు బంధుమిత్రులు విమానాశ్రయానికి చేరుకుని దుబ్బ శ్రీనివాస్ గుప్త కుటుంబాన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువుల ఆత్మీయతతో విమానాశ్రయంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పీజీఆర్ మాట్లాడుతూ.. తన కూతురు, అల్లుడు, మనవడు, మనవరాలు అమెరికా పర్యటనకు వెళ్తుండటం సంతోషంగా ఉందని, వారి ప్రయాణం సురక్షితంగా సాగాలని, అమెరికాలో ఆనందంగా గడిపి క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుబ్బ సంపత్, దుబ్బ రామశ్రీ, సాహితీ శ్రీనివాస్, అక్కా--బావ, కోడళ్లు తదితర కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని దుబ్బ శ్రీనివాస్ గుప్త కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి



**యాదగిరిగుట్ట టెంపుల్ ఆగస్టు 10 (జనంసాక్షి):**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి . ఈ సందర్భంగా ఆలయ అధికారులు సంప్రదాయరీతిలో ఆయనకు స్వాగతం పలికారు. ప్రధానాలయం లోని స్వయంభూవు లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించి, స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ ముఖ మండపం లోని ఉత్సవ మూర్తుల వద్ద అష్టోత్తర పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వేద మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని, మల్లారెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషకరమన్నారు. కేసీఆర్ తెలంగాణలో ఉన్న ప్రతీ దేవాలయాలను అభివృద్ధి చేయాలనే దృక్పథంతో, యాదగిరిగుట్ట క్షేత్రాన్ని గొప్ప సంకల్పంతో పునర్నిర్మాణం చేశారన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు గాలి గోపురానికి బంగారం ఇవ్వాలని చెప్పగా, తాము స్వంతంగా ఒక కిలో బంగారం, నియోజకవర్గం దాతల సహకారంతో తొమ్మిది కిలోలు, మొత్తంగా పది కిలోలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కేసీఆర్ యాదగిరిగుట్టను చాలా అభివృద్ధి చేశారని. ఈ దేవాలయం ఇంకా అభివృద్ధి చెంది, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటం

### కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జైల్‌భరోలో భాగంగా రాస్తారోకో



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 10 (జనం సాక్షి):**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, కష్టజీవుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ ఆందోళనలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జంగిలి వెంకటరత్నం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని విమర్శించారు. కార్మికుల పనిగంటలను పెంచడంతో పాటు పని భద్రత, కనీస వేతనాలకు భంగం కలిగించే విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్మికులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కార్మిక హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు విజయ, అనసూయ, ముంతాజ్, సుగుణ, రంగమ్మ, సీత, నాగమణి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాల నేపథ్యంలో మల్లెలమడుగులో పారిశుధ్య పనులు

### పనులను పరిశీలించిన ఎంపీడీవో ముత్యాలరావు



**అశ్వాపురం ఆగస్టు 10 (జనంసాక్షి):**మల్లెలమడుగు గ్రామంలో విషజ్వరాలు, వర్షాకాల సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పారిశుధ్య చర్యలను ముమ్మరం చేశారు. సోమవారం ఎంపీడీవో ముత్యాలరావు మల్లెలమడుగు గ్రామాన్ని సందర్శించి, సర్పంచ్ మచ్చ నరసింహారావు ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుధ్య పనులను దగ్గరుండి పరిశీలించారు. గ్రామంలోని అన్ని ఆవాస ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, డ్రైనేజీలను శుభ్రం చేయడం, మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టారు. వర్షాకాలంలో అపరిశుభ్రత, నీరు నిల్వ ఉండటం వల్ల సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సూచించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి ఆహారం తీసుకోవాలని, బయట లభించే తినుబండారాలకు దూరంగా ఉండాలని కోరారు. విషజ్వరాల నివారణకు పంచాయతీ అధికారులు చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు దండి రాములు, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, ఆశా వర్కర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## బోరు వేయించి నీటి కొరతను తీర్చిన సర్పంచ్



**చింతలపాలెం ఆగస్టు 10 (జనంసాక్షి):**చింతలపాలెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నిధులతో గ్రామ సర్పంచ్ కందుల రామ కోటిరెడ్డి సహకారంతో ముస్లిం బజార్ నందు బోరు వేయించి నీటి కొరతను తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సంబంధించి త్రాగు నీరు మోటార్లు,సిసి రోడ్లు,విద్యుత్ లైట్లు,డ్రైనేజీలు విష యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా పనులు చేయిస్తామని పేర్కొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకట్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ జంగాల అనంతమ్మ పుల్లయ్య,మాజీ సర్పంచ్ కందుల సుందర మల్లేశ్వర రెడ్డి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ దస్తగిరి,మాజీ నీటి సంఘం చైర్మన్ షేక్ పంతులు జానీ, వార్డ్ నెంబర్లు ఏరబోలు రామిరెడ్డి,షేక్ రియాజ్,షేక్ మస్తాన్,ఏడో వార్డు నెంబర్ షేక్ జమీల,కాకినాడ మక్బుల్ పాషా, షేక్ షబిల్,షేక్ మక్బూల్ బాషా,జనిగ వెంకటేశ్వర్లు,షేక్ సైదా,షేక్ కరీముల్లా, షేక్ జానీ,బుడేమియా,షేక్ నాగులు, సుతారి కాజా,ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం--2కు నూతన భవనం మంజూరు చేయాలి



**అశ్వాపురం ఆగస్టు 10 (జనంసాక్షి):**మొండికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం--2కు ప్రభుత్వం వెంటనే నూతన భవనం మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య కోరారు. సోమవారం అంగన్వాడీ కేంద్రం--2 నిర్వహిస్తున్న భవనాన్ని ఆమె పరిశీలించారు. భవనం పరిస్థితి సురక్షితంగా లేకపోవడంతో చిన్నారుల భద్రత దృష్ట్యా ప్రస్తుతం ఇతరుల భవనాన్ని అద్దెకు తీసుకుని అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణ వంటి సేవలను అందించే కీలక కేంద్రాలని, అలాంటి కేంద్రానికి సొంత భవనం లేకపోవడం వల్ల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. .కావున సంబంధిత అధికారులు అంగన్వాడీ కేంద్రం--2కు స్థల పరిశీలన చేసి, నూతన భవన నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మర్రి సంధ్య కోరారు. చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివారెడ్డి, వార్డు సభ్యులు రామగిరి శశిరేఖ, కొమరం రాము, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కల్లూరు లో అంగరంగ వైభవంగా ఆషాడబోనాల వేడుకలు





**కల్లూరు ఆగస్టు 10(జనం సాక్షి):**ఆషాడ మాసం బహుళ ఏకాదశి సందర్భంగా తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేడుకలను కల్లూరు లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని తిరువూరు క్రాస్ రోడ్ సమీపాన కొలువై ఉన్న మారెమ్మ తల్లి దేవాలయంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలోఅమ్మవారికి పంచామృతాలు , పసుపు కుంకుమ శ్రీ గంధంతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకముల పుష్పములు పండ్లు కూరగాయలతో అమ్మవారినీ శాకాంబరీ దేవిగా అలంకరించారు. కుంకుమ పూజలునిర్వహించారు. బోనాల పండగ సందర్భంగా మహిళలు, శివసత్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను నెత్తిన పెట్టుకొని మంగళ వాయిద్యాలతో, నృత్యాలు చేసుకుంటూ కల్లూరు పట్టణం నుండి ఊరేగింపుగా మారెమ్మ అమ్మవారి దేవాలయానికి చేరుకొని చీర సారే , తోపాటు బోనాలను సమర్పించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ మేకపోతులు, కోళ్లను బలి ఇచ్చి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డి



**బూర్గంపహాడ్ ఆగస్టు 10 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, బూర్గం పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లక్ష్మీ పురం మాజీ ఉప సర్పంచ్ ఆత్మీయ నాయకుడు పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డి తన కుమారుడి వివాహానికి రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్కను ఆత్మీయంగా ఆహ్వానించారు. ములుగులో సోమవారం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్ తో కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు వివాహ వేడుకల వివరాలను తెలియజేసి, కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా సీతక్క పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డిని అభినందిస్తూ, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యులపై దాడులు ఆపాలి




**భద్రాచలం ఆగస్టు 10 (జనంసాక్షి):-** డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై జరిగిన దారుణ హత్యకు నిరసనగా, వైద్యులపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం పట్టణంలో వైద్యులు గళమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో విధుల్లో ఉండగా హత్యకు గురైన మహిళా వైద్యురాలి జ్ఞాపకార్థం, ఆమెకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో 'అభయ డే' పేరుతో ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించారు.లకొత్తగూడెం జిల్లా గైనకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. "వైద్యులపై దాడులు ఆపాలి.. వైద్యులకు రక్షణ కల్పించాలి" అంటూ నినాదాలు చేస్తూ వైద్యులు నిరసన తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న వైద్యులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, వైద్యులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వైద్యులు పేర్కొన్నారు. మహిళా వైద్యుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో గైనకాలజిస్ట్ సంఘం నాయకులు డాక్టర్ జయభారతి, డాక్టర్ చల్లగుల్ల స్పందన, డాక్టర్ సరోజ, డాక్టర్ భార్గవి, డాక్టర్ పూజ, డాక్టర్ అలీనాతో పాటు పలువురు వైద్యులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలపై జైల్‌భరో



**బూర్గంపహాడ్ ఆగస్టు 10 (జనంసాక్షి):-** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో చేపట్టిన జైల్‌భరో కార్యక్రమం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సోమవారం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా, రైతు సంఘం తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్మికులు, కర్షకులు ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోను భగ్నం చేసేందుకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని నాయకులు ఆరోపించారు.. .కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎస్.కె. అబిద్, సీఐటీయూ నాయకురాలు, ఐద్వా మండల కార్యదర్శి పాపినేని సరోజిని, కేవీపీఎస్ మండల కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల కార్యదర్శి నాగేశ్వరరావు, మరియమ్మ, అప్పారావు, ప్రతాప్, ఆదూరి నర్సింహారావుతో పాటు కార్మికులు, కర్షకులు, వివిధ రంగాల అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో

## కార్పోరేట్లకు దేశ సంపద దోచి పెడుతున్న మోడీ

**టేకులపల్లి,ఆగస్టు 10(జనం సాక్షి):**మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ టేకులపల్లి మండల కేంద్రం బోడు రోడ్డు సెంటర్ లో భారీ రాస్తారోకో జైల్ భరో సోమవారం నిర్వహించారు.మోడీ ప్రభుత్వం కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయా లని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ టేకులపల్లి మండల కేంద్రంలో సిఐటియు, రైతు ,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు,ఈ సందర్భంగా కుంజ హైమావతి అధ్యక్షతన జరిగిన సభలోఆయన మాట్లాడుతూ పరాయి పాలన పోవాలని క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని,నేడు మోడీ ప్రభుత్వం, కార్పోరేట్లతో కలిసి కార్మికులకు, రైతుల కు, దేశ ప్రజలకు వ్యతిరేకంగా చేస్తున్న పాలన పోవాలని జైల్ భరో కార్యక్రమం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్పోరేట్ల ప్రయోజనం కోసం ఏకపక్షంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చిందన్నారు.నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మికుల హక్కులు కాలరాసిందన్నారు, వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం కోసం విదేశా లతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాల ని ఆయన డిమాండ్ చేశారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధ రించాలని,వీబీజీరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్




చేశారు. నూతన విత్తన, విద్యుత్ చట్టాల ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈసం నరసింహారావు, కడుదుల వీరన్న, సీఐటీయూ మండల కన్వీనర్ కుంజ హైమావతి, రైతు సంఘం మండల కార్యదర్శి పూనెం స్వామి, తెలంగాణ ఆదివాసీ గిరిజనసంఘం మండల కార్యదర్శి కుంజ రమేష్,కోయగూడెం వార్డు మెంబర్ పూనెం చంద్రశేఖర్,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పూనెం శిరోమణి, బి.లక్ష్మి,జి.లక్ష్మి,విద్య,మంగ, చైతన్య, మాధవి, ఈసం రామకృష్ణ, నాగేంద్రబాబు,పూనెం బుచ్చయ్య ప్రేమ్ కుమార్, సుదర్శన్,మాడె శేఖర్,చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జైల్ భరో



**కల్లూరు ఆగస్టు 10(జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటి యు అఖిల భారత రైతు సంఘం , అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కల్లూరులో నిర్వహించిన జైల్ భరో కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి మాట్లాడుతూ ప్రజలపై పెరుగుతున్న భారాలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్మిక హక్కులపై దాడులు, రైతుల సమస్యలు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి కొరత తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు..అలాగే పేదలకు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి తగిన ఆర్థిక సహాయం, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యా-వైద్య రంగాలను కాపాడటం, సామాజిక భద్రత పథకాలను విస్తరించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.

## విజయవంతంగా జైలు బరో



**మధిర, ఆగస్టు 10 (జనంసాక్షి) :**మధిర పట్టణంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జైలు బరో కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి ఇతర నాయకులు పాల్గొని అరెస్టు కావడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ పేదలుగా మార్చే కుట్ర చేస్తుందని వారి హక్కులను కాల రాస్తుందని దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా ఈరోజు ప్రజాసంఘాలుదేశవ్యాప్తంగా ఈరోజు ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపులోభాగంగా పెద్దఎత్తునఆందోళననిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంగడాల అమరయ్య షేక్ ఉద్దండు సాహెబ్ నాయకులు తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. వివిధ ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు

# పోడు సాగుదారులపై దాడులను ప్రతిఘటించాలి

## ప్రజా వ్యతిరేక పాలకులపై ప్రజలు తిరగబడాలి

**టేకులపల్లి,ఆగస్టు 10(జనంసాక్షి):**పోడు సాగుదారు లపై దౌర్జన్యాలు, దాడులను ప్రతిఘటించాలని,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులపై ప్రజలు తిరగబడాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా పిలుపునిచ్చా రు. సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు సెంటర్‌లో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఐదవ రోజు నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 6న పినపాక నియోజకవర్గంలోని బయ్యారం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర సోమవారం టేకులపల్లి మండల కేంద్రానికి చేరుకుందని తెలిపారు.జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఆగస్టు 6 నుంచి 14 వరకు ఈ యాత్ర కొనసాగుతుందని చెప్పారు. టేకులపల్లి ప్రాంతంలో నూతన బొగ్గు భూగర్భ గనులను ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యా రని విమర్శించారు. ప్రజా చైతన్య యాత్ర టేకులపల్లి నుంచి సీతారాంపురం,కారుకొండ,హేమచంద్రపురం, ఎదురుగడ్డ మీదుగా కొత్తగూడెం పట్టణానికి చేరుకుంటుందని షాబీర్ పాషా ఈ సందర్భంగా తెలిపారు.ఈ ప్రజా చైతన్య యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఇల్లందు నియోజకవర్గఎమ్మెల్యే కోరం కనకయ్య సభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేద ప్రజలు,విద్యార్థులు,అన్ని



వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు.ప్రజా సమస్య ల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. పుల్లారెడ్డి, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మచ్చ శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామ్‌చందర్, సహాయ కార్యదర్శి నాగార్జునచారి, డేగల రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు గుగులోత్ సోనీ, కార్యదర్శి జయమ్మతో పాటు మండల నాయకులు రవీందర్, లక్ష్మణ్, మధు, నరేందర్, యువరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగిలాల్, శ్యాంబాబు, లాలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన

## కల్పిస్తున్న తహసిల్దార్ పి శ్రీనివాసరావు



**నూతనకల్ ఆగస్టు10 ( జనంసాక్షి)** : మండలం లో అన్నదాతలు వరి పొలాలను ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఈ సీజన్ లో వర్షాలు సరిగా లేకపోవడంతో చెరువులు కుంటలు బోరు బావులలో నీటిమట్టం రాను రాను తగ్గుముఖం పడుతుందని తహసిల్దార్ పి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావంతో వర్షాపాతం తగ్గినందున రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని మన ప్రభుత్వం"రైతులతో మాట పంట మార్పిడికి బాట" అనే కార్యక్రమం ద్వారా రైతులందరినీ కూడా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మరియు నీటి నిర్వహణపై అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమము ద్వారా అవగాహన కల్పిస్తున్నాము.వ్యవసాయ అధికారి సైదా నాయక్ మాట్లాడుతూ నూతనకల్ మండలంలో మొత్తం సాగుభూమి 22200 ఎకరాలు కాగా ఇప్పటివరకు సాగు అయిన వరి 8500 ఎకరాలు, పెసర 445 ఎకరాలు, కంది 613 ఎకరాలు, పత్తి 7220 ఎకరాలు పంటలు సాగు చేయగా మిగిలిన సాగు చేయకుండా ఉన్న భూమి 3200 ఎకరాలు ఉన్నదని ఇప్పటికైనా రైతులు అవగాహన చేసుకుని ఆరుతడి పంటల వైపుకు మళ్లాలని వారు పిలుపునిచ్చారు.రైతు సోదరులందరూ కూడా ప్రత్యామ్నాయ పంట లను నీటిని తక్కువగా వినియోగిస్తున్న కంది, పెసర్లు మినుములు, వేరుశనగ, జొన్న మరియు ఉద్యాన సాగు చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమములో తుంగతుర్తి ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి భారతి, ఎంపీడీవో సునీత,సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, ఏఈఓ జానయ్య రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ కామర్స్ అధ్యాపకుడిగా డా. శ్రీరామ్ దైదకు ప్రతిష్ఠాత్మక పురస్కారం

### బోధన, పరిశోధన రంగాల్లో విశిష్ట సేవలకు ఐపీఏ గుర్తింపు




**గుర్రంపోడు, ఆగస్టు 10, (జనంసాక్షి):**కామర్స్ విద్యా రంగంలో విశిష్ట సేవలు, నాణ్యమైన బోధన, పరిశోధన, విద్యార్థుల మార్గదర్శకత్వంలో అందిస్తున్న అద్భుత సేవలకు గుర్తింపుగా బద్రుక కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా. శ్రీరామ్ దైదకు ప్రతిష్ఠాత్మక ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రాక్టికల్ అకౌంటెన్సీ "బెస్ట్ కామర్స్ ఫ్యాకల్టీ అవార్డు--2025" లభించింది. గుర్రంపోడు మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన శ్రీరామ్ దైదకి హైదరాబాద్‌లోని ఎఫ్‌టిసిసిఐ , రెడ్డి హిల్స్‌లో నిర్వహించిన ఐపీఏ సన్మాన కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోకాయుక్త జస్టిస్ ఎ. రాజశేఖర్ రెడ్డి హాజరై డా. శ్రీరామ్ దైదకు అవార్డును అందజేసి సత్కరించారు.రెండు దశాబ్దాలకు పైగా కామర్స్ విద్యా రంగంలో సేవలందిస్తున్న డా. శ్రీరామ్ దైద బోధనతో పాటు పరిశోధన, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, విద్యాసంబంధిత మార్గదర్శకత్వం, పాఠ్య ప్రణాళికల రూపకల్పన, అధ్యాపక శిక్షణ కార్యక్రమాలు తదితర రంగాల్లో విశేష కృషి చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, పరిశోధనా కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు తన వంతు కృషి చేస్తున్నారు. పరిశోధనా వ్యాసాల ప్రచురణ, పుస్తక రచన, విద్యార్థులకు మార్గదర్శకత్వం, వివిధ విద్యా కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యం ద్వారా కామర్స్ విద్యాభివృద్ధికి ఆయన విశేష సేవలందిస్తున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, పరిశోధనా దృక్పథం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం తన విద్యా సేవలకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని డా. శ్రీరామ్ దైద ఈ సందర్భంగా తెలిపారు. తన విద్యా ప్రస్థానంలో నిరంతరం ప్రోత్సహించిన బద్రుక కళాశాల కార్యదర్శి కిషన్ బద్రుక, డైరెక్టర్ ప్రొఫెసర్ అభిరామ కృష్ణ, ప్రిన్సిపల్ డా. బి. మోహన్ కుమార్, సహచర అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం భవిష్యత్తులో మరింత అంకితభావంతో బోధన, పరిశోధన విద్యా సేవలను కొనసాగించేందుకు తనకు ప్రేరణనిస్తుందని డా. శ్రీరామ్ దైద పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యా రంగ ప్రముఖులు, అధ్యాపకులు, సహచరులు మరియు శ్రేయోభిలాషులు ఆయనను అభినందిస్తూ, కామర్స్ విద్యా రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు ఈ పురస్కారం సముచిత గుర్తింపుగా పేర్కొన్నారు.

# మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

### ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్




**కొండమల్లేపల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):**నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తుల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్‌ను నోటిఫై చేయడం, విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన చట్టానికి సవరణలు వంటి చర్యలకు పూనుకోవడం ద్వారా పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలను తీసుకొస్తోందని విమర్శించారు. కార్మికుల శ్రమను మరింతగా దోచుకునేందుకు పని దినాలను పెంచుతూ రోజువారీ పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటల వరకు పెంచుకునే విధంగా యజమాన్యాలకు స్వేచ్ఛ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 8 గంటల పని, సమ్మె హక్కు కార్మిక సంఘాల హక్కులు, ఉద్యోగ భద్రత వంటి హక్కులను లేబర్ కోడ్స్ ద్వారా కాలరాస్తున్నారని అన్నారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్‌పై కఠిన ఆంక్షలు విధించడం ద్వారా కార్మికుల సంఘటిత పోరాటాలను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కార్మికవర్గం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని, పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై కోతలు, ఆంక్షలు విధిస్తోందని అన్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, ఐకేపీ, వీఏఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరోగ్యశాఖలోని వివిధ స్కీమ్‌లలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో ప్రజలు ఉపాధి హామీ పనులపై ఆధారపడుతున్నారని అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కఠిన నిర్ణయాల వల్ల ఉపాధి హామీ పథకం నిరుగారిపోతోందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి గ్రామీణ పేదలకు సంవత్సరానికి కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రమావత్ లక్ష్మణ్ నాయక్, రమావత్ రాము నాయక్, కృష్ణ, షకీరా, బాలు, అశోక్ , కళ్యాణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రైతులు పండిస్తున్న పంటలకు సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మహావరుణ యాగం నాగార్జునసాగర్ విజయ విహార్ లో సీఎం రేవంత్ రెడ్డి హాజరై మహావరుణ యాగం నిర్వాహించారు.మహా వరుణయాగ కార్యక్రమంలో నల్లగొండ జిల్లాకు చెందిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులను ఎమ్మెల్యే బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతుల సంక్షేమం, రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుందని రైతు పంటకు ప్రకృతి సహకరించాలని రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సమృద్ధిగా నీరు అందాలని రైతు కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఈ మహావరుణ యాగం సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.

# పగతిశీల తల్లిదండ్రుల సంఘం జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

### జిల్లా అధ్యక్షుడిగా గ్యార యాదగిరి ఏకగ్రీవ ఎన్నిక



**కొండమల్లేపల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):**ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగుల జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా గ్యార యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులు నిర్ణయించారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా గ్యార యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఒంటెపాక సుష్మ, జిల్లా అధికార ప్రతినిధిగా అర్జుంకి కిరణ్,ఉపాధ్యక్షులుగా శంకర్, తొంట సుధా, పొలిమేర దశరథ, సహాయ కార్యదర్శులుగా రామావత్ బాలు నాయక్, నల్లబెల్లి డేవిడ్ రాజ్, ఇంద్ర కుమార్, ప్రచార కార్యదర్శులుగా కొమ్ము సుదర్శన్, మేడి స్వామి, కోశాధికారిగా సైదాచారి, కమిటీ సభ్యులుగా విద్య శ్రీ, గుండె రామలింగం, నామ సైదులు, కొమ్ము యాదగిరి, ముదిగొండ యాదయ్య, శ్రీలత, అందుగుల నాగరాజులను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫౌండర్ మచ్చ నరసయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఈదుల రామాంజనేయులు, అధికార ప్రతినిధి మాతంగి రాములు, కోశాధికారి ఆకులపల్లి శ్రీను, సహాయ కార్యదర్శి స్వామి, రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు గ్యార యాదగిరి మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సంఘం తరపున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా, వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వంపై అవసరమైన స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు.

# ముందస్తు అరెస్టులు మానవ హక్కుల ఉల్లంఘనే




**తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 10 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జున సాగర్ లో వరుణ యాగం నిర్వహిస్తున్న నేపథ్యంలో తిరుమలగిరి సాగర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి కార్యక్రమం ఉందనే కారణంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతిపక్షాలపై ప్రభుత్వం అణిచివేత ధోరణిని అవలంబించడం సరికాదని, ఇప్పటికైనా ఈ విధానాన్ని విడనాడి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో మండల పార్టీ నాయకులు చవ్వ నాసర్ రెడ్డి, శాగం కోటిరెడ్డి, వల్లపు ఎల్లయ్య, జూపల్లి గోపి తదితరులు ఉన్నారు.

## కూచిపూడి శాస్త్రీయ నృత్య సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభం




**మధిర, ఆగస్టు 10 (జనంసాక్షి)** :ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని కళా సాధన నృత్యకళానికేతన్ నిర్వాహకులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత కళ్యాణపు నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం కూచిపూడి శాస్త్రీయ నృత్యంలో డిప్లమా చేయడమే కాకుండా టీటీడి సప్తగిరి ఛానల్ అంతర్జాతీయ దూర దర్శన్ ఛానల్ లో బి.గ్రేడ్ సర్టిఫికెట్ పొందిన కుమారి అమృత వర్షిణి నేతృత్వంలో చిన్నారులకు ఆరుద్రా నక్షత్ర నటరాజ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు హాజరై సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించి శాస్త్రీయ నృత్యం మన భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువుటద్దమని, చిన్నతనం నుంచే పిల్లలకు ఇటువంటి కళల్లో శిక్షణ ఇప్పించడం అభినందనీయమని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం నృత్య కళానికేతన్ విద్యార్థినులు తమ అభినయంతో, పదలయలతో కూచిపూడి నాట్య విశిష్టతను ప్రతిబింబించేలా చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సీనియర్ కూచిపూడి నృత్య గురువులు ఆనంద్,ఇంచార్జ్ సింధు,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ




**భద్రాచలం ఆగస్టు 10 (జనంసాక్షి)** :భద్రాచలంలో సోమవారం రోటరీ క్లబ్ ఆధ్వ్యంలో స్థానిక పాత మార్కెట్లో చిరు వ్యాపారులకు రోటరీ క్లబ్ తరపున గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ అజీమ్ మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా భద్రాచలం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతనంగా అధ్యక్షులుగా తాను, కార్యదర్శిగా పాపినేని రాజేష్, ట్రెజరర్ గా కొత్త రామకృష్ణ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఈ ఏడాది రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు అజీమ్ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు నేరుగా ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కుటుంబ పోషణకు ఉపయోగపడే విధంగా కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు తదితరాలను అందించడంతో పాటు అవసరమైన వారికి వివిధ రకాల సహాయ కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. రోడ్ల పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వారికి భద్రాచలం రోటరీ క్లబ్ అండగా నిలిచింది. ఎండ, వాన నుంచి రక్షణ కల్పించడంతో పాటు వారి వ్యాపారానికి ఉపయోగపడేలా 50 మంది చిరు వ్యాపారులకు 50 గొడుగులను సోమవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కుటుంబ పోషణ కోసం ప్రతిరోజూ రోడ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే సెప్టెంబరు నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలికలకు 120 సైకిళ్లను సెప్టెంబర్ నెలలో పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వాధ్యక్షులు యశోద రాంబాబు, కటుకూరి ప్రభాకర్ గుప్తా, రొటేరియన్స్ చలపతి, కొండవీటి సందీప్, కార్యదర్శి పాపినేని రాజేష్, ట్రెజరర్ కొత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జైల్ భరోతో దద్దరిల్లిన భద్రాచలం

## భారీ రాస్తారోకోతో స్తంభించిపోయిన రాకపోకలు



**భద్రాచలం ఆగస్టు 10 (జనంసాక్షి):-** భద్రాచలంలో సీఐటీయు, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జైల్ భరో కార్యక్రమం ఉధృతంగా సాగింది. పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించడంతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోగా ఆ ప్రాంతం నినాదాలతో నిండిపోయింది. కార్మికుల కోసం దేశ సంపదను దోచిపెడుతున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడుదామంటూ కార్యకర్తలు నినదించారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకతో భారీగా వాహనం నిలిచిపోవడంతో పోలీసులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలాన్ని చేరుకొని బలవంతంగా నాయకులను కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు కార్యకర్తల మధ్య తోపులాట జరగగా కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నాయకుల అరెస్టు నిరసిస్తూ కార్యకర్తల పెద్ద సంఖ్యలో భద్రాచలం పోలీస్ స్టేషన్ కి చేరుకొని స్టేషన్లోని బెటాయించి జైల్ బరోని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో ఏజె రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను యజమానుల దయాదాక్షిణ్యాలపై వదిలే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకునేది ఆయన స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునేంత వరకు పోరాటాలను మరింత ఉధృతం ఏది రమేష్ హెచ్చరించారు. మోడీ సర్కార్ దిగివచ్చేంత వరకు ఉద్యమాలకు విరామం లేదు అని ఏజే రమేష్ స్పష్టం చేశారు. రాస్తారోకో సందర్భంగా కార్మిక కర్షకులు పెద్దఎత్తున నినాదాలు చేయడంతో బ్రిడ్జి సెంటర్ పరిసర ప్రాంతం మార్మోగింది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సాగిన జైల్ భరో కార్యక్రమం భద్రాచలంలో కార్మిక కర్షక ఐక్యతను చాటింది. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎం. బి నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వామి, సిఐటియు జిల్లా నాయకులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, కొలగాని రమేష్, ఐద్వా పట్టణ అధ్యక్షురాలు జీవనజ్యోతి, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సున్నం గంగ, పట్టణ కన్వీనర్ కుంజ శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు సతీష్ బాబు, భూపేంద్ర, ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రెటరీ రవీంద్ర, సిఐటియు నాయకులు అనుకోజు నరసింహ చారి, చాట్ల శ్రీనివాసరావు, ఎస్కే జాకీర్, మార్బుల్, చంటి, స్కీం వర్కర్లు చంద్ర లీల, వెంకటలక్ష్మి, లలిత, ఐద్వా నాయకులు లీలావతి, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ 'చేయూత' అందాలి

## కౌన్సిలర్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లకు అవగాహన సదస్సు



**ఖమ్మం రూరల్, ఆగస్టు 10:(జనం సాక్షి )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేయనున్న చేయూత పింఛన్లలో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఎదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత సూచించారు.సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో చేయూత పింఛన్ల అర్హుల జాబితా ఎంపిక పై మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనిత మాట్లాడుతూ..ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనర్హులు పింఛన్ పొందకుండా పకడ్బందీగా పరిశీలన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక జరగాలని,పింఛన్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ధ్రువపత్రాలను తనిఖీ చేయడంతోపాటు క్షేత్రస్థాయిలో పరిస్థితులను ధ్రువీకరించాలని అన్నారు.ప్రతి వార్డులో అర్హులైన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పథకం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అర్హత ఉన్న ఏ ఒక్కరూ పింఛన్‌కు దూరం కాకుండా చూడటంతోపాటు.. అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకత, నిష్పక్షపాతత్వం, జవాబుదారీతనం పాటించాలని తెలిపారు. కౌన్సిలర్లు తమ వార్డుల్లో అర్హులను గుర్తించేందుకు సహకరించాలని, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు నిబంధనల ప్రకారం దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్ పర్సన్ తమ్మినేని నవీన్,కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి

## ఆగస్టు 23 న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి



**టేకులపల్లి,ఆగస్టు 10(జనంసాక్షి):** రాష్ట్రంలో 2004 నుంచి అమలులో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జ్రూ)ను తక్షణమే రద్దు చేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు భద్రత కల్పించే పాత పెన్షన్ విధానం (ఠ్రూ)ను పునరుద్ధరించాలని తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ ప్రభుత్వాన్ని కోరారు. జీవితాంతం ప్రభుత్వ సేవలో ఉన్న ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడిపేలా పెన్షన్ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.సిపిఎస్ విధానం వల్ల పదవీ విరమణ అనంతరం అనేక మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సరిపడా పెన్షన్ లభించక వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం చేసిన తర్వాత కూడా వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత లేకపోవడం అత్యంత బాధాకరం. ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించేది ఓ పి ఎస్ మాత్రమే అనిఅన్నారు.రాష్ట్ర ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని బాణోతు లక్ష్మ తెలిపారు. పి ఆర్ సి ఆలస్యం, పెండింగ్ డి ఎ లు, సిపిఎస్ బకాయిలు, ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు తదితర సమస్య లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కాలయాపన చేయకుండా ప్రభుత్వం చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరారు."ఒక్క శాఖ కాదు,రాష్ట్ర ఉద్యోగు లంతా ఒక్కటే" అని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్య గళం ఒక్కటే మాకు కావాలన్నారు.సిపిఎస్ రద్దు,ఓ పి ఎస్ పునరుద్ధర ణతో పాటు ఉద్యోగ,ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 23న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యా యులు పాల్గొని విజయవంతం చేయాలని బాణోతు లక్ష్మ పిలుపునిచ్చారు. "ఎంతకాలం ఈ మౌనం? ఎంతకాలం ఈ నిస్సహాయత? మన భవిష్యత్తు కోసం ఇప్పుడే ఉద్యమించాలి. పాత పెన్షన్ సాధించే వరకు ఐక్యంగా పోరాడాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

# కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను 29 కార్మిక చట్టాలను రద్దు చేయాలి

## కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నాలు



**అల్లపల్లి ఆగస్టు 10( జనం సాక్షి)**మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల వ్యతిరేక చట్టాలను రద్దుచేసి లేబర్ కార్మికులకు న్యాయం చేయాలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రేసు ఎల్లయ్య, కొమరం హనుమంతరావు మాట్లాడుతూ లేబర్ కార్మిక సౌకర్యాలపై దాడి చేస్తూ యాజమాన్లకు ప్రయోజనం కలిగించే విధంగా.2025 నవంబరు 21న 4లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందని 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని వీటివల్ల కార్మికులు, ఉద్యోగులపై పనిభారం పెరుగుతుందని జీతభత్యాలు మాత్రం పెరగవాని ఘాటుగా హెచ్చరించారు ఉద్యోగ భద్రత ఉండదు సంక్షేమ పథకాలు అమలు కావు దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వెంటనే వ్యతిరేక కార్మిక చట్టాలను రద్దు చేయాలని తెలిపారు ఐకెపి వివో ఏ.అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్స్ వంటి కార్మికులపై పని భారం పడుతుందని 8 గంటల పని కి 12 గంటలకు పని భారం పడుతుందని అన్నారు ప్రభుత్వ గౌరవ వేతనం 18,500 నుండి 26వేల రూపాయల వరకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు మాత్మ గాంధీ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశారని దీనివల్ల వ్యవసాయ.కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని అన్నారు నూతన విద్యా విధానం వల్ల విద్యారంగం పూర్తిస్థాయి కార్పొరేటీకరణ అవుతుంది విద్యుత్ సవరణ బిల్లు వంటి వినియోగదారులపై భారం పడుతుంది ప్రభుత్వం విద్యుత్తు రంగం ప్రైవేట్ పరం అవుతుంది రైతుల గిట్టుబాటు ధర ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం వెంటనే దిగి రావాలని ఘాటుగా హెచ్చరించారు వీటన్నిటికీ నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమానికిపిలుపునిచ్చాయని దేశవ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు కేంద్ర బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని తెలియజేయడం జరిగిందనిఅన్నారు.ఈకార్యక్రమంలో ×ఖా వివో ఏ మండల అధ్యక్షులు దొడ్డి రాము సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులుసుగుణ.బోజమ్మ,సుభద్ర.జయశ్రీ.శిరీష.+పార్వతి సుభద్ర.కోటమ్మ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# అధికారులతో ఇబ్బందుల్లేవు.. పాత్రికేయులే అడ్డుగా ఉన్నారట

## సెలవు దినాలే టార్గెట్‌గా మట్టి మాఫియా దందా

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు10 (జనం సాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట గుట్టల్లో మట్టి మాఫియా రెచ్చిపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జేసీబీలతో గుట్టలను తవ్వుతూ, పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో యథేచ్ఛగా మట్టి తరలిస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారంటూ స్థానికుల ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.పగలు--రాత్రి తేడా లేకుండా మట్టి లోడ్లు తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు కొడై కూస్తున్నాయి. "అధికారులతో ఏ ఇబ్బందులు లేవు.. పాత్రికేయులే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు" అంటూ మట్టి మాఫియాకు చెందిన కొందరు ధీమాగా వ్యాఖ్యానిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయా? లేక అధి కారులకు ముడుపులు ముట్టాయి? నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తున్నారా? అన్నదానిపై అధి కారులు తక్షణమే తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సహజ వనరులను కొల్లగొడుతున్న మట్టి మాఫియాపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.సెలవు రోజులను అడ్డాగా చేసుకుని మట్టి మాఫియా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు, అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు నిఘా పెంచి, అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# జైల్ బరో కార్యక్రమం విజయవంతం -సి ఐటియు నాయకులు విఠల్



**పెనుబల్లి, ఆగస్ట్ 10(జనం సాక్షి )**కార్మిక, రైతు వ్యవసాయ, కూలీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో సోమవారం పెనుబల్లి మండలం వి.ఎం బంజర్ రింగ్ సెంటర్ లో నిర్వహించిన జైలు భరో కార్యక్రమం విజయవంతం అయిందని, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు. అంబేద్కర్ సెంటర్ నుండి సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నాలుగు లేబర్ కోళ్లను తక్షణమే రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని విద్యుత్తును ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలనినినాదాలు చేశారు.స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని, ఇవి బిజీ రాంజీ చట్టాన్ని రద్దు చేసి గతంలో ఉన్న చట్టాన్ని అమలు చేయాలనిడిమాండ్ చేశారు. ప్రదర్శన కారులను వి ఎం బంజర్ పోలీసు అరెస్టుచేసి పూచి కత్తుపై విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు గాయంతిరపతి రావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిట్టి మొదల కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చెమట విశ్వనాథం, సిఐటియు మండల కన్వీనర్ గుడిమెట్ల బాబు, మహిళా సంఘం మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి, ప్రజానాట్యమండలి డివిజన్ అధ్యక్షులు కంటే సత్యం, హమాలీ యూనియన్ నాయకులు మిద్దె స్వామి, తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## శంకరంబాడి సుందరాచారికి అక్షర నీరాజనం




**భద్రాచలం ఆగస్టు 10 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతిని తెలంగాణ సాహితి--భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శాఖ అధ్యక్షుడు తాతోలు దుర్గాచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కవులు, రచయితలు, గాయకులు సుందరాచారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గాచారి మాట్లాడుతూ.. 1914 ఆగస్టు 10న తిరుపతిలో జన్మించిన సుందరాచారి చిన్ననాటి నుంచే కవిత్వం రాశారని, గేయాలు, బుర్రకథలు, నాటకాలు, ఖండకావ్యాలు తదితర సాహిత్య ప్రక్రియల్లో విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన రచించిన 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. 1977 ఏప్రిల్ 8న ఆయన కన్నుమూశారని, ఆ గేయం పాడుకున్నంతకాలం సుందరాచారి తెలుగు ప్రజలకు చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

## శ్రావణ శోభలో భద్రాద్రి రామాలయం

### సీతారాముల సన్నిధిలో వరుసగా ఆధ్యాత్మిక వేడుకలు



**భద్రాచలం ఆగస్టు 10 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- శ్రావణమాసాన్ని పురస్కరించుకుని భద్రాచల శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో వరుసగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సామూహిక కుంకుమార్చన, సుదర్శన హోమం, వరలక్ష్మీవ్రతం, పవిత్రోత్సవాలతో పాటు శ్రీకృష్ణాష్టమి, ఉట్ల ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో కె. దామోదర్‌రావు తెలిపారు.ఈ నెల 14న శ్రీరామ సేవా మండపంలో సామూహిక కుంకుమార్చన, 18న సుదర్శన హోమం, 21న వరలక్ష్మీవ్రతం, సామూహిక సహస్రనామ కుంకుమార్చన నిర్వహి ంచనున్నారు. 20 నుంచి ఐదురోజుల పాటు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. 23న అంకురారోపణతో ప్రారంభమై 24న పవిత్రాది వాసం, అష్టోత్తర శతకలశావాహనం, 25న స్వామివారికి స్నపన తిరుమంజనం, పవిత్రారోపణం నిర్వహిస్తారు. 28న పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. అదే రోజు హయగ్రీవ జయంతి వేడుకలు నిర్వహించనున్నారు.

# ఎండిపోతున్న పంటలు వర్ధకాలవ నీళ్లు విడుదల చేయాలి

## యాగాలతో నీళ్లు రావు మోటార్లు ఆన్ చేస్తేనే వస్తాయి



**మాడుగులపల్లి ఆగస్టు 10( జనం సాక్షి ):**నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు వర్ధకాలవ ద్వారా తక్షణమే నీటిని విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో నీటి ఎద్దడి వల్ల పరిస్థితి అత్యంత అద్వానంగా తయారైందని, పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అయ్యా ముఖ్యమంత్రి గారూ రైతుల ఆక్రోశాన్ని అర్థం చేసుకోండి యాగాలు చేసినంత మాత్రాన కాలవల్లోకి నీళ్లు రావు, లిఫ్ట్ మోటార్లు ఆన్ చేస్తేనే నీళ్లు వస్తాయి అని ఘాటుగా విమర్శించారు ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో మోటార్లు స్టార్ట్ చేసి, వర్ధకాలవ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీటిని పారించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు నీటిని వెంటనే విడుదల చేయకపోతే రైతుల తరపున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల సర్పంచ్ పుట్టల సందీప్ పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల ఫోరం పగ్గాలు కోటిరెడ్డికి



**గుర్రంపోడు, ఆగస్టు 10 (జనంసాక్షి):**గుర్రంపోడు మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు జరిగిన ఎన్నికల్లో మండల ఫోరం అధ్యక్షుడిగా మేకల కోటిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నల్లగొండ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు గాదే రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుంభం వేణుగోపాల్‌రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా మంచి కంటి ప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా పోలోజు దక్షిణాచారి, ప్రధాన కార్యదర్శిగా టంగుటూరి సాయికుమార్, సహాయ కార్యదర్శిగా అందుగుల గణేష్, కోశాధికారిగా పాల్వాయి ఏడుకొండలు ఎన్నికయ్యారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా పర్సనబోయిన రాధా వెంకన్న, ఉపాధ్యక్షురాలిగా కోట్ల సుప్రియ శ్రీనాథ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మేకల కోటిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ఉప సర్పంచుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు తమ కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల పరిధిలోని పలువురు ఉప సర్పంచులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రసూల్ జన్మదిన వేడుకలు ఘనం



**మాడుగులపల్లి ఆగస్ట్ 10 (జనం సాక్షి ):**మాడుగులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ మండల అధ్యక్షుడు ఎస్.కె. రసూల్ జన్మదిన వేడుకలను సోమవారం మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు, విలేకరులు రసూల్‌కు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు, జర్నలిస్టులు రమేష్, నాగరాజు, రాజు, తిరుమలేష్, భరత్, శ్రీను, గంట సైదులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్, పాస్టర్ మేడి రాజు, దర్శనం నాగయ్య, దావీద్ తదితరులు పాల్గొన్నారు అలాగే పలు కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు వాట్సాప్ మరియు సోషల్ మీడియా వేదికగా రసూల్‌కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఎస్ఐ శివకృష్ణకు ఘన సన్మానం

### ప్రజలకు సమన్యాయం అందించాలి



**తుర్కపల్లి, ఆగస్టు 10: (జనం సాక్షి)**తుర్కపల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శివకృష్ణను లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పిఎస్) జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందించాలని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, సర్పంచ్ సుధాకర్ నాయక్, వెంకటేష్ నాయక్, చిన్న నాయక్, హరి నాయక్, వీరు నాయక్, లక్ష్మణ్, బాలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ ముందస్తు అరెస్ట్



**నూతనకల్ ఆగస్టు10 ( జనంసాక్షి)**నల్గొండ జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో నూతనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్నా మల్లయ్య యాదవ్ ను నూతనకల్ పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మున్నా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా, 6 గ్యారెంటీలను అమలు చేయకుండా బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు అరెస్ట్ అయిన వారు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, మొగ్గుల వెంకన్న, దేశపంగు మధు, ఉప్పుల వీరు యాదవ్, నల్లగొండ మురళి, బండి అనిల్, మహేష్, సతీష్, సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ప్రజా సేవకుడు పగడాల సైదులు యాదవ్ ఆర్థిక చేయూత



**తిరుమలగిరి (సాగర్), ఆగస్టు 10 (జనంసాక్షి):**మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన అనుముల గామ్మ అనారోగ్యంతో మృతి చెందటంతో. ఆమె మృతిచెందిన విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం తన సేవా కార్యక్రమాల్లో భాగంగా మృతురాలి కుమారుడు అనుముల యేసుకు రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయం అందిస్తూ గత కొంతకాలంగా ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పగడాల సైదులు యాదవ్‌ను పలువురు అభినందించారు. ఎక్కడ ప్రజలకు ఆపద ఎదురైనా తనవంతు సహాయం చేసేందుకు ముందుకు వస్తూ, ప్రజా సేవ చేయడమే తన కర్తవ్యంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా సైదులు యాదవ్ తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తూ తనదైన శైలిలో ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పున్నమ్మ సైదులు, గ్రామ పెద్దలు దండం శ్రీను, ఇరిగి సైదులు, అనుముల సోమయ్య, అనుముల గోపి తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదాం

**పెన్ పహాడ్, ఆగస్టు 10 (జనం సాక్షి ):**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మండల నూతన కమిటీని సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వగ్గు సోమన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య, జిల్లా కార్యదర్శి ముషం హరిప్రసాద్ ల సమక్షంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షుడిగా నీలకంఠం జయరామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా మీసాల నాగయ్య, కార్యదర్శిగా గంగారపు హరికృష్ణ, కోశాధికారిగా కత్తి ఉపేందర్, సహాయ కార్యదర్శిగా మామిడి సైదులు, సంయుక్త కార్యదర్శిగా నన్నే పంగ నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మార్గదర్శకత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పనిచేస్తోందన్నారు. హైకోర్టు వెలువరించిన తీర్పులో జర్నలిస్టుల అక్రిడేషన్ కమిటీలో సంఘానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. ప్రతి జర్నలిస్టుకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ అంశాలపై పోరాడుతామని తెలిపారు. విధి నిర్వహణలో



జర్నలిస్టులపై జరిగే దాడులను ఖండిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి సంఘం అండగా నిలుస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి ముషం హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిల నుంచి నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వగ్గు సోమన్న మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యతే బలమని, నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచిస్తూ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేస్తామని, యూనియన్ నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన విజయలక్ష్మి

**చింతలపాలెం(జనంసాక్షి):**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు సూర్యాపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన సతీమణి బొబ్బా విజయలక్ష్మి దొండపాడు గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం, తన భర్త పుట్టినరోజును కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచి తమ ఉదారతను చాటుకున్నా రు. ఇటీవల దొండపాడు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఈశ్వరాచారి కుటుంబాన్ని విజయలక్ష్మి స్వయంగా పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, పండ్లు మరియు కూరగాయలు అంద జేశారు. అలాగే ఎస్సీ కాలనీకి చెందిన రేపాల రవి కుమార్ గుండె నొప్పితో మరణించడంతో భార్యను పరామర్శిం చి ఓదార్చారు. వాళ్ళ కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, పండ్లు మరియు కూరగాయలు అందజే సి తమ మానవత్వాన్ని చాటుకున్నారు .ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా





నిలుస్తూ, నాయకుడి పుట్టినరోజున సేవా కార్యక్రమాలు చేపట్టిన బొబ్బా విజయలక్ష్మి కి గ్రామస్తులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు పత్తిపాటి విజయ్, పార్టీ నాయకులు, మహిళా సోదరిమణులుమరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా భిక్షాల మహేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక



**కనగల్లు, ఆగస్టు 10 (జనం సాక్షి)** రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం కమిటీ అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు సోమవారం కనగల్లు మండల గ్రామపంచాయతీల ఉపసర్పంచులు మండల కేంద్రంలోని రైతు వేదికలు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గాదె రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంభం వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. గౌరవ అధ్యక్షులుగా మండలి చంద్రయ్య, మండలఅధ్యక్షులుగా బిక్షాల మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బీరెల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా కొమ్మగోని జానకమ్మ పాపయ్య, సహాయ కార్యదర్శిగా కందుల రమేష్, . అధ్యక్షులుగా ఎన్నికైన మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట (జనంసాక్షి):**జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఫిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరి ంచారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు జిల్లా ఎస్పీని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి కె.నరసింహ ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తుంగతుర్తి పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులుగా పోతురాజు, బాణాల

**తుంగతుర్తి ఆగస్టు 10 (జనం సాక్షి)** :తుంగతుర్తి మండల పిఆర్టియు అధ్యక్షులు గా పోతురాజు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బాణాల సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ మేరకు సూర్యాపేటలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ సమక్షంలో తుంగతుర్తి మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ,అసోసియేట్ అధ్యక్షులు గా మహమ్మద్ జమీల్ షరీఫ్ ,మహిళా అసోసియేట్ అధ్యక్షులు గా కొండ లక్ష్మి ,ఉపాధ్యక్షులు గా చెంచల వెంకటరమణ ,మహిళా ఉపాధ్యక్షులు గా గుడుపూడి సుచిత ,కార్యదర్శిలు గా ధరావత్ సూర్యచంద్ర ,బానోత్ రవి మహిళా కార్యదర్శిలు గా ఎన్నికైన మిర్యాల శ్రీదేవి ,నిమ్మరబోయిన నవీనా ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కందుకూరి శివశంకర్ ,దుండగుల ఎల్లయ్య , మండల విద్యాధికారి బోయిన లింగయ్య , రాష్ట్ర





అసోసియేట్ అధ్యక్షులు గుజ్జ భాస్కర్, జాటోత్ రాజన్న, ఆసనబాద్ చంద్రశేఖర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు చిత్తలూరి శ్రీరాములు, పిన్నం సురేష్ ,రఘుపతి పాల్గొన్నారు

# పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి పాలన సాగిస్తే ప్రజ స్వామ్యం సహించదు

## దేశంలో అవినీతి నల్లదానాన్ని వెలిగి తీయాలి




**కామేపల్లి,ఆగస్ట్ 10 (జనంసాక్షి):**-దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి పాలను కొనసాగిస్తే ప్రజలు సహించరని తిరుగుబాటు చేస్తారని సిపిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దండి సురేష్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర సోమవారం మండలంలోని ఊట్కూర్, కామేపల్లి,తాళ్ల గూడెం,కొత్త లింగాల, పండితాపురం గ్రామాల్లో కొనసాగింది. ఈ యాత్ర సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో కొత్త లింగాలలో జరిగిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మోసపూరిత అబద్దాలతో అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు పూర్తి కావస్తుందని కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ధనికుల వద్ద ఉన్న నల్ల ధనాన్ని వెలికి తీసి మహిళల ఖాతాల్లో వేస్తామని ఇచ్చిన హామీలు నీటి మీద రాతలు గా మిగిలాయని ఆరోపించారు. దేశంలో దొడ్డిదారిన తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు అమలు చేయడానికి కేంద్ర పాలకులు ప్రయత్నిస్తే రైతులు అన్ని పార్టీలు అడ్డుకున్నాయని తెలిపారు. ఇప్పటికే దేశ సంపదను అదాని,అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్ట పెట్టానికి విశ్వ ప్రయత్నం చేస్తూ ప్రజాస్వాన్ని ఖూని చేస్తున్నారని ఆరోపించారు. దీంతో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అంగన్వాడి టీచర్లకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రాష్ట్ర ప్రభుత్వం తమ ఆధీనంలో తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగావ అవకాశం కల్పించి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వారికి సమాన పనికి సమాన వేతనం అందించి ఆదుకోవాలని. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కు అంగన్వాడీ టీచర్లు సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని అందించడం జరిగింది . ఈ విషయంపై అసెంబ్లీలో కొత్తగూడెం నియోజవర్గం ఎమ్మెల్యే కోననేని సాంబశివరావు చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు కనీస వేతనము 45 వేల రూపాయలు అంగన్వాడి టీచర్లకు ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలన తీరుగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగితే వారికి పట్టిన గతే ఈ పాలకులకు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు,జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, ఏపూరి లతాదేవి, జిల్లా నాయకులు పోటు కళావతి, సింగు నరసింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, యంగల ఆనందరావు,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల,సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల నాయకులు సతకోటి సత్యనారాయణ, పుచ్చకాయల శ్రీను. బండి శ్రీను, అంబడిపూడి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్షర ఫౌండేషన్ కు వైకుంఠ రథం అందజేత



**సూర్యాపేట (జనంసాక్షి):**ఎస్ కెఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు సూర్యాపేట జిల్లా ప్రజలకు ఉపయోగపడే రూ. 14 లక్షల మహేంద్ర బొలెరో వైకుంఠ రథంను అక్షర ఫౌండేషన్ సభ్యులకు ఎస్ కెఆర్ కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంకినేని కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అంత్యక్రియల సమయంలో వైకుంఠ రథ సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాస్ మాట్లాడుతూ హాస్పిటల్ లో చనిపోయిన మృతదేహాలను వారి గ్రామాలకు చేరవేయుట, అత్యవసర సమయంలో మృతదేహాలను రవాణా చేయుట, సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత గ్రామాలలో దహన సంస్కారాలకు వైకుంఠ రథ సేవలు అందించుట, వీటితోపాటు డెడ్ బాడీ ఫ్రీజర్స్ కూడా 24 గంటలు ట్యాంక్ బండ్ దగ్గర గల హిందూ మహా ప్రస్థానం నందు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. మున్ముందు అక్షర సేవలను ఇంకా విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, బత్తుల దామోదర్ రెడ్డి, ఉప్పల మధు, రమేష్, మందడి రమాదేవి, షేక్ నజీర్ భాష, బత్తుల ఉపేందర్, ధరావత్ వీరాసింగ్, రామకృష్ణ, గడ్డం వీరబాబు, జటంగి ముత్తయ్య, నాగరాజు,యాస అక్షయ్ రెడ్డి, వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మర్రిగూడ, ఆగస్టు 10 (జనం సాక్షి)**చిన్ననాటి స్నేహాలు, పాఠశాల జ్ఞాపకాలు జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేని మధురానుభూతులని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత బాల్య స్నేహితులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో ఆత్మీయత, ఆనందం వెల్లివిరిసింది. మర్రిగూడ ఉన్నత పాఠశాలలో 1996--97 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు హైదరాబాద్ సమీపంలోని రాగన్నగూడ ఏబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి తమ గురువులు ప్రభాకర్ రెడ్డి, కమలాకర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాల రోజుల్లోని స్నేహం, ఆటపాటలు, గురువుల బోధనలు, అప్పటి మధుర స్మృతులను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో రామ్రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ, నాయకులు కన్నెగోని శంకర్ యాదవ్, చెరుకు శ్రీరామ్ గౌడ్, పగడాల శంకర్, లక్ష్మీపతి, ముత్యాలు, పిట్టల తిరుమలేష్, ఇద గిరి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజసేవే లక్ష్యంగా శ్రీవాసవి సేవాసమితి సేవలు




**సూర్యాపేట(జనంసాక్షి):**సమాజసేవే లక్ష్యంగాశ్రీవాసవి సేవా సమితి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘ జిల్లా కార్యాలయంలో సంఘ సభ్యులకు ఐడెంటి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవాసవి సేవాసమితిలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐడెంటి కార్డు ఇవ్వడం జరుగుతుందని, ఈ ఐడెంటి కార్డు ద్వారా హైదరాబాదులోని రెండు కార్పొరేషన్ ఆసుపత్రులతో పాటు కర్నూలు ,వనపర్తి హాస్పటల్ లలో ఫీజు రాయితీ కలదని తెలిపారు. సమాజసేవలో భాగస్వాములయ్యేందుకు సంఘ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, బిక్కుమల్ల సంతోష్ కుమార్, శ్రీరంగం రాము, చిల్ప అశ్వినికుమార్, మిట్టపల్లి రమేష్, గుండా కృష్ణ, కోటా శివ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### పాత స్తంభాల స్థానంలో కొత్త వాటితో సమస్యకు పరిష్కారం



**బూర్గంపహాడ్ ఆగస్టు 10 (జనంసాక్షి)** భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో శిథిలావస్థకు చేరిన పాత విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా పాత స్తంభాలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో పాటు కాలనీ ప్రజలకు ఇబ్బందులు ఎదురవు తున్నాయి. కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు బూర్గంపహాడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు ఆదేశాలతో విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. పాడైపోయిన స్తంభాల కారణంగా ప్రమాదం జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. పాడైపోయిన స్తంభాల కారణంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా అండదోళన చెందుతున్న ప్రజలకు కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడంతో ఊరట లభించిందని స్థానికులు తెలిపారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సురక్షితంగా ఉండేలా చర్యలు చేపట్టిన సర్పంచ్ మందా నాగరాజు, విద్యుత్ శాఖ అధికారులకు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల డిగ్రీ కళాశాలల్లో మహిళా బోదనా సిబ్బంది నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

### ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం ఆగస్టు 10 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం ఐటీడీఏ ఆద్వర్యంలో ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన మహిళ బోదన సిబ్బంది కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు. అభ్యర్థులు పీజీలో 55 శాతం మార్కులతో పాటు నెట్/సెట్/ పీహెచ్‌డీలలో ఏదైనా అర్హత సాధించి ఉండాలని తెలిపారు. ఇంగ్లీషు రెండు, గణితం ఒకటి, బోటనీ ఒకటి, కంప్యూటర్ సైన్స్ ఒకటి, కామర్స్ ఆరు, పొలిటికల్ సైన్స్ ఒకటి, కెమిస్ట్రీ రెండు, హిస్టరీ రెండు మొత్తం 19 పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీ పద్దతిపై భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను 13వ తేదీ సాయంత్రంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల కొత్తగూడెం, కేవల్‌ఆర్‌పీజీ కాలేజీ పాల్వంచలో సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9848965711, 7989325024 నెంబర్లో సంప్రదించాలని కోరారు.


## పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయాలని పిలుపు

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మానె రామకృష్ణ



**భద్రాచలం ఆగస్టు 10 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :-** భద్రాచలంలో ప్రతి వార్డులో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మానె రామకృష్ణ అన్నారు. భద్రాచలంలో సోమవారం జరిగిన 13వ వార్డు బీఆర్ఎస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు న్యాయం జరిగే వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరపున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అలాగే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో నిజమైన పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్లు దక్కేలా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, గోసుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బత్తుల నర్సింహులు, మాజీ ఎంపీపీ శాంతమ్మ, మహిళా నాయకులు సీతామహాలక్ష్మి, ముంతాజ్, రాధా, శిరీష, రహిమ, నాగరాజు, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం వెంకమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్



**కల్లూరు ఆగస్టు 10(జనం సాక్షి):**కల్లూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లంకృష్ణ మాతృమూర్తి బొల్లం వెంకమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె దశదినకర్మ కార్య క్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ , కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్, పట్టణ కమిటీ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, యాస శ్రీకాంత్, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లా రావు ,తదితరులు వెంకమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల జన్మదిన వేడుకలు



**వలిగొండ, ఆగస్టు 10 (జనం సాక్షి ):**మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పైళ్ల శేఖర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,కలగాలనిఆకాంక్షించారు. ఈకార్యక్రవ ంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట(జనంసాక్షి):** కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని కిరాణా అండ్ ఫాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ భవన్ లో నిర్వహించారు. సంఘ నూతన అధ్యక్షులుగా వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా పాలవరపు నరసింహారావు, కోశాధికారిగా చల్లా విశ్వనాథం ఎన్నికయ్యారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల పదవులకు ఎన్నికలు జరగగా, కోశాధికారి పదవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేసిన వెంపటి రమేష్ కు 121, బొమ్మిడి అశోక్ కు 75 ఓట్లు రాగా వెంపటి రమేష్ 46 ఓట్లతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన పాలవరపు నరసింహారావుకు 144 ఓట్లు, వెన్న నరేష్ రెడ్డికి 50 ఓట్లు రాగా పాలవరపు నరసింహారావు 94 ఓట్లతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమ గెలుపుకు సహకరించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ప్రతి సంఘ సభ్యునికి న్యాయం చేసేలా అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని బాణాసంచా కాల్చి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణ అధికారిగా నీలా శ్రీనివాస్,సహాయకులుగా మహేందర్కర్ వెంకట్రావు, సంకురుశెట్టి చంద్రశేఖర్, యామ సుధాకర్, బిక్కుమల్ల సంతోష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ రంగం నుండి వైదొలగాలి

### మోడీ విధానాలను ప్రతిఘటించి కార్మిక హక్కులను సాధించాలి




**కోదాడ( జనం సాక్షి):**క్విట్ ఇండియా స్ఫూర్తితో విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలు భారత వ్యవసాయ రంగం నుండి తప్పుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. సోమవారం అఖిల భారత పిలుపులో భాగంగా కోదాడ పట్టణంలో జైలు బరో కార్యక్రమాన్ని నిర్వహించారు. సుందరయ్య భవనం నుండి ప్రదర్శన బయలుదేరి అనంతరం రంగా థియేటర్ సెంటర్లో రాస్తారో చేయటం జరిగింది. అనంతరం రాములు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నుండి భారతదేశ సంపదను స్వదేశీ ,విదేశీ కార్పోరేట్ సంస్థలకు చౌకగా అప్పగిస్తున్నారని విమర్శించారు. కార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు తీసుకొచ్చారని ఆయన అన్నారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో వేలాదిమంది కార్మికులు, కర్షకులు రోడ్డెక్కి తమ హక్కుల కోసం నినదించారని పేర్కొన్నారు. పార్లమెంట్ లో తన అధికార బలాన్ని ఉపయోగించి నాడు ప్రజలు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి ప్రజా వ్యతిరేకమైన పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు వామ పక్షాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజీ రాంజీ పథకాన్ని తీసుకొచ్చి పేదల కంట్లో మట్టి కొట్టాడని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టని రద్దుచేసి భారత వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఆయన అన్నారు అనంతరం రాజీవ్ చౌరస్తా వద్ద జైలు బరో చేసిన సిపిఎం నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి ట పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, కోటగిరి వెంకటనారాయణ, బుర్రి శ్రీరాములు,ఎం ముత్యాలు, షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి సోంపం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి చైర్మన్‌గా మీలా మహదేవ్ ఏకగ్రీవ ఎన్నిక



**సూర్యాపేట(జనంసాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి చైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పీవీసీ ఎండీ మీలా మహదేవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం లయన్స్ కంటి ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారి మొరిశెట్టి లక్ష్మాధి, సహాయ ఎన్నికల అధికారులు యాద కిరణ్, గుడిపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు మరింత విస్తృతంగా అందించాలని వారు ఆకాంక్షించారు. కార్యదర్శిగా పెండెం చంద్రశేఖర్, కోశాధికారిగా చిలుముల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తోట శ్యామ్‌ప్రసాద్, కక్కిరేణి చంద్రశేఖర్, పోలబోయిన నర్సయ్య యాదవ్, సంయుక్త కార్యదర్శిగా మిర్యాల సుధాకర్ ఎన్నికయ్యారు. ఏవోగా ఉప్పల రాజేంద్రప్రసాద్, పిఆర్ఓగా రాచర్ల కమలాకర్,ఈసీ సభ్యులుగా నూక వెంకటేశం గుప్తా, ఈగ దయాకర్, పటేల్ నరసింహారెడ్డి, బోనగిరి భాస్కర్, ఆరే సురేష్‌రెడ్డి, కుమ్మరికుంట్ల లింగయ్య, బెలిదే అంజయ్య, రామడుగు ధర్మారావు, చల్లా లక్ష్మీకాంత్, రాచకొండ శ్రీనివాస్, మట్టపల్లి రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ లయన్స్ ఐ హాస్పిటల్ అభివృద్ధికి, పేద ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించేందుకు సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఆసుపత్రి సేవలను మరింత విస్తరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి వరుణ యాగం సందర్భంగా జిల్లాలో అక్రమ అరెస్టులు దారుణం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్




**పి.ఏ.పల్లి,ఆగస్టు 10(జనంసాక్షి ):**ఎస్ ఎఫ్ ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ను గుడిపల్లి పోలీసులు సోమవారం నాడు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్ లో వరుణయాగం సందర్భంగా జిల్లాలో పోలిసు యాంత్రాంగం జిల్లా వ్యాప్తంగా ఎస్ ఎఫ్ ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం అని అన్నారు. ప్రజాపాలన పేరుతో విద్యారంగం సమస్యలు పరిష్కరించకుండా ప్రజలను పక్కదారి పట్టించడం కోసం యాగాల పేరుతో భోగాలను అనుభవిస్తూ ఆశాస్త్రీయమైన పాలన వైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని అన్నారు. పెరుగుతున్న టెక్నాలజీ సైన్స్ లాంటి పక్కనపెట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేయడం కోసం వర్ణ యాగాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. మంత్రాలకు చింతకాయలు రాలవని యాగాల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసి పబ్బం గడపడం దుర్మార్గం,రాష్ట్రంలో 10,814 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి పెట్టి ఒకపక్క విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతుంటే,విద్యార్థులకు అండగా విద్యార్థి సంఘాలు పోరాటాలు చేస్తుంటే విద్యార్థి ఉద్యమాలను పోలీసులతో అణచాలని చూస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని,విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు బతికిపట్టి కట్టలేదన్న చరిత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్చిపోదని హెచ్చరించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బలమైన సమరశీల పోరాటాలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు రమావత్ దామోదర్ ఉన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు రోడ్డు పాలు



**ఆళ్లపల్లి ఆగస్టు10( జనం సాక్షి):** మండల కేంద్రంలోని రాయపాడు గ్రామపంచాయతీ ముత్తాపురం గ్రామం లో ఇంటింటికి నల్లా పైపులు వేసి నల్లాలు పెట్టడం అధికారులు మర్చిపోయారని ప్రజల ఆరోపిస్తున్నారు సంబంధం పెద్దూరు పాతూరు గ్రామంలో మిషన్ భగిరథ తాగునీరు అందటం లేదని ప్రజలు వాపోతున్నారు మండల కేంద్రంలోని ఏజెన్సీ గ్రామాలలో మిషన్ భగిరథ ఇంటింటికి పైప్ లైన్లకు వేసి నల్లాలు ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఐటీసీ కాలుష్యంపై అర్ధరాత్రి ఆగ్రహం



**బూర్గంపహాడ్ ఆగస్టు 10 (జనంసాక్షి)** పారిశ్రామిక వాడ సారపాకలోని ఐటీసీ కర్మాగారం నుంచి వెలువడుతున్న కాలుష్యంపై ఓ యువకుడు అర్ధరాత్రి వినూత్న రీతిలో నిరసన తెలిపాడు. ఆదివారం అర్ధరాత్రి ఐటీసీ ప్రధాన గేటు వద్ద తన ద్విచక్రవాహనాన్ని అడ్డంగా ఉంచి గేటు ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగాడు. కర్మాగారంలో ఉత్పత్తి ప్రక్రియలో వెలువడే రసాయనాలతో కూడిన నీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేయకుండానే గోదావరిలోకి విడుదల చేస్తున్నారంటూ యువకుడు ఆరోపించాడు. పరిశ్రమల కాలుష్యంపై అధికారులు కూడా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరాడు.